క్లుప్తంగా

వలంటీర్లకు నియామకపత్రాలు



వలంటీర్లకు నియామకపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు

బొండపల్లి: మండలంలోని ఎం.కొత్తవలస, వెదురువాడ గ్రామాలకు కొత్తగా నియమితులైన ఇద్దరు గ్రామవలంటీర్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చల్లా చలంనాయుడు మంగళవారం నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు తమ పరిధిలోని కుటుంబాలకు పథకాలు అందేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, ముద్దూరు సర్పంచ్ మునకాల పైడిపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి

కొత్తవలస: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లైబ్రేరియన్ ఏ.పద్మావతి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇటీవల వ్యాసరచన, క్విజ్, ఆటల పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో విజేతలకు ఎస్.కోట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి చేతులు మీదుగా మంగళవారం బహుమతులు అందజేశారు. స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ భీమశంకర్, ఎన్ఎస్ఎస్ పీఓ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద తాగునీటి బోరు ఏర్పాటు



బోరు డ్రిల్లింగ్ పనులను పరిశీలిస్తున్న నాయకులు

బొండపల్లి: నెలివాడలో ఆభయాంజనేయస్వామి ఆలయం సమీపంలో భక్తుల కోసం తాగునీటి బోరు డ్రిల్లింగ్ పనులను సర్పంచ్ తాళ్లపూడి కిర్తీ, వైఎస్సార్‌సీపీ నాయకులు తాళ్లపూడి అప్పలనాయుడు మంగళవారం పూజలు చేసి ప్రారంభించారు. హ్యాండ్ బోరు ఏర్పాటుకు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య రూ.1.35 లక్షలు మంజూరు చేయించారని తెలిపారు.

రూ.60 లక్షలతో రోడ్డు పనులు



చురుగ్గా సాగుతున్న వెన్నె గ్రామ బీటీ రోడ్డు పనులు

జామి: మండలంలోని భీమసింగి–వసంత ప్రధాన రహదారి నుంచి వెన్నె గ్రామానికి రూ.60 లక్షలతో కిలోమీటర్ మేర తారురోడ్డు నిర్మాణ పను లు శరవేగంగా సాగుతున్నాయి. దశాబ్దాల క్రితం గ్రామానికి నిర్మించిన బీటీ రోడ్డు పూర్తిగా శిథిలమై, అధ్వానంగా తయారైంది. ఈమార్గంలో రాకపోకలు సాగించేందుకు గ్రామ స్తులు అవస్థలు పడాల్సి వచ్చేది. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో అనేకసార్లు నాటి పాలకులు, కలెక్టర్‌కు గ్రామస్తులు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకుం డా పోయింది. సమస్యను గ్రామస్తులు గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య దృష్టికి తీసుకువెళ్లడంతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ప్రస్తుతం పనులు జోరుగా సాగుతుండడంతో ఆగ్రామ సర్పంచ్ చలుమూరి జయలక్ష్మి, స్థానికుడు,రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, ఎంపీటీసీ ఆర్.సత్యం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు 'జగనన్నకు చెబుదాం'

వేపాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కూర్మనాథ్ పట్నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుం దని, మండల ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేయవచ్చని సూచించారు. మండల అధికారులు అంతా హాజరు కావాలని కోరారు.

సత్యసాయి జయంతోత్సవాలు రేపు

బొండపల్లి: కొవ్వాడపేట గ్రామంలో సత్యసాయి 98వ జయంతోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు సత్య సాయి సేవాసమితి సభ్యులు తెలిపారు. సత్యసాయి ఆలయం వద్ద ఓంకారంతో ఉత్సవాలు ప్రారంభిస్తామని, అనంతరం నగర సంకీర్తన,వేద పఠనం, ప్రవచన కర్త జి.ఎస్.ఆర్ మూర్తి ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉంటాయని చెప్పారు. ముఖ్యఅతిథిగా సీతం ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ మజ్జి శశి భూషణరావు హాజరవుతారని తెలిపారు. ఆలయం వద్ద మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తామని, భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సంక్షేమ సారథిని దీవించండి

పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా దీవించాలని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం పండగలా కొనసాగుతోంది. మంగళవారం సాయంత్రం పలుగ్రామాల సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల బోర్డులను ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. గ్రామాల్లో పెద్దలు, స్థానిక నాయకుల సమక్షంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం నాయకులు సహపంక్తి భో జనాలు చేసి పల్లె నిద్ర చేశారు. సోమవారం రాత్రి పల్లె నిద్రచేసిన నాయకులు ఆయా గ్రామాల్లో మంగళవారం ఉదయం ఇంటింట ప్రచారం నిర్వహించారు. నాలుగున్న రేళ్లగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించడంతో పాటు..2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబునాయుడు చేసిన మోసాలను ప్రజలకు గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు అమలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి 2024 ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని ప్రజలను కోరారు.

– గజపతినగరం/ చీపురుపల్లి/ఎస్.కోట సాక్షి నెట్‌వర్క్



కొత్తవలస: దేవాడలో ఇంటింట ప్రచారం చేస్తున్న వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు, నాయకులు



దత్తిరాజేరు: పెదకాదలో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు, తదితరులు



బొండపల్లి: నెలివాడలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చిన్నంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



జామి: చింతాడలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సరయు, తదితరులు



గుర్ల: చోడవరంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, సూర్యనారాయణరాజు, సన్యాసినాయుడు



కొత్తవలస: దేశపాత్రునిపాలెంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



లక్కవరపుకోట: జమ్మాదేవిపేటలో ఇంటింట ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, తదితరులు



చీపురుపల్లి: విశ్వనాథపురంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



వేపాడ: సోంపురంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు



చీపురుపల్లిరూరల్: రామలింగాపురంలో పథకాల బోర్డును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): మందిరవలసలో మాట్లాడుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ విశ్వేశ్వరరావు



గంట్యాడ: కొండతామరపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి



మెరకముడిదాం: కొర్లాం సభలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి వేణుగోపాలరావు



మెంటాడ(గజపతినగరం రూరల్): గంగచోళ్లపెంటలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్ఞానదీపిక



చీపురుపల్లిరూరల్: అలజంగిలో పార్టీ జెండా ఎగురవేస్తున్న నాయకులు

చదవడం,రాయడం తప్పనిసరిగా రావాలి



చీపురుపల్లి: మాట్లాడుతున్న డిప్యూటీ డీఈఓ వాసుదేవరావు



గజపతినగరం: ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎంఈఓలు విమలమ్మ, సాయిచక్రధర్

చీపురుపల్లి: ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు తెలుగుతో పాటు ఇంగ్లిష్‌లో చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని డిప్యూటీ డీఈఓ కె.వాసు దేవరావు అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని పలు పాఠశాలల సబ్జెక్టు ఉపాధ్యాయులకు అభ్యసనా భివృద్ధిపై మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈశిక్షణ శిబిరాన్ని పరిశీలించిన డిప్యూటీ డీఈఓ మా ట్లాడుతూ విద్యార్థులకు చదవడం, రాయడం రానప్పుడు వారిలో సామర్థ్యాలు పెంపొందించడం కష్టమవుతుందన్నారు. ప్రాథమికస్థాయిలోనే చదవడం, రాయడం నేర్పించాలని స్పష్టం చే శారు. డైట్ అధ్యాపకులు ఎల్.రామకృష్ణ, ఎంఈఓ ఎం.బూసినాయుడు, హెచ్ఎం కె.చంద్రశేఖర్, రిసోర్స్ పర్సన్‌లు కె.నాగేశ్వరరావు, నాగరా జు, జనార్దన, రమణ, సీఆర్ఎంటీలు కె.రామకృష్ణ, పి.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సులభంగా అర్థమయ్యేలా బోధించాలి

గజపతినగరం: విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు ఎంఈఓ విమలమ్మ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6,7,8 తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ పేరిట స్థానిక బాలికోన్నత పాఠశాలలో మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ముందుగానే లెసన్ ప్లాన్ సిద్ధంచేసుకుని, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని చెప్పారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఎంఈఓ–2 సాయిచక్రధర్, హెచ్ఎం చిప్పాడ రమేష్ కుమార్, సీఆర్పీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గైనిక్,క్యాన్సర్ వైద్యశిబిరం రేపు

దత్తిరాజేరు: మండలంలోని పోరలి గ్రామంలో ఈనెల 23న ఉచిత గైనిక్, క్యాన్సర్ వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు సాయికుమార్ మంగళవారం తెలిపారు. గ్రామంలోని శ్రీనివాస మెడికల్ షాపు వద్ద నిర్వహించే ఈశిబిరంలో గైనికాలజిస్టులు, ఆంకాలజిస్టులు వైద్య పరీక్షలు చేస్తారని చెప్పారు. ఏగ్రామం వారైనా వచ్చి ఆధార్ కార్డ్ చూపించి వైద్య సేవలు పొందవచ్చని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

అకాలవర్షాలతో ఆందోళన



జమ్మాదేవిపేట సమీపంలో తడిసిన వరి పనలు

కొత్తవలస/ లక్కవరపుకోట: కొత్తవలస, ఎల్.కోట మండలాల అన్నదాతలు అకాల వర్షాలతో ఆందోళన చెందుతున్నా రు. ఇప్పటికే చేతికందిన ఖరీఫ్ వరిపంటను పలుగ్రామాల్లో రైతులు కోతలు చేసి వరిపనలను పొలాల్లోనే ఉంచారు. సోమ, మంగళవారాల్లో కురిసిన చిరుజల్లులకు వరిపనలు తడిసిపోయాయి. కొత్తవలస మండలంలోని సుమారు 400 ఎకరాల్లో,లక్కవరపుకోట మండలంలో సుమారు 1100 ఎకరాల్లో వరి పంట కోసి పొలాల్లోనే ఉన్నట్లు వ్యవసా యశాఖ అధికారులు చెబుతున్నారు. తడిసిన పంట పాడవ్వకుండా కాపాడుకునే పద్ధతులను రైతులకు వ్యవసాయ సిబ్బంది వివరిస్తున్నారు.

సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం



మహిళకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు, తదితరులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమప్రాధాన్యం ఇస్తున్నారని గరివిడి జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు అన్నారు. గరివిడి మండలంలోని కొండపాలెం మేజర్ పంచాయతీలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరా తీశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ సివుకు కాంతారావు, స్థానిక నాయకులు ఇక్బాల్, కిరణ్, వి.శ్రీను, బుజ్జి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రం పరిశీలన



శిక్షణ పొందుతున్న మహిళలు

గజపతినగరం: స్థానిక లయన్స్ క్లబ్ వద్ద విజయవాడకు చెందిన వాసవ్య మహిళా మండలి, బెజ్జిపురం యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో సీడీబీఐ బ్యాంకు సహాయంతో మహిళలకు ఉష స్వావలంబన శిలాయి స్కూల్ వారు కుట్టుశిక్షణ ఇస్తున్నారు. ఈశిక్షణ కేంద్రాన్ని ఉష ఇంటర్నేషనల్, సీడీబీఐ స్టేట్ కో–ఆర్డినేటర్ టి.రాజ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లోని మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. వారం రోజుల శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందిస్తామని తెలిపారు. ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ కోన శివయ్య, ట్రైనీ లలిత కుమారి, దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సీఈఓ ఎల్.శాంతి తదితరులు పాల్గొన్నారు.

కులగణన సక్రమంగా నిర్వహించాలి

• ఈనెల 27 నుంచి కులగణన



కొత్తవలస: కులగణనపై శిక్షణ ఇస్తున్న జామి తహసీల్దార్ హేమంత్‌కుమార్



మెరకముడిదాం: మాట్లాడుతున్న మాస్టర్ ట్రైనర్ ఎస్.రామకృష్ణ



దత్తిరాజేరు: మాట్లాడుతున్న ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు

మెరకముడిదాం: కులగణన సక్రమంగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనీ ఎస్.రామకృష్ణ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామవలంటీర్లకు కులగణనపై ఎంపీడీఓ ఎం.రత్నం ఆధ్వర్యంలో మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింట కులగణన చేపట్టాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్. వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, పప్పల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వారం రోజుల్లో పూర్తి చేయాలి

కొత్తవలస/లక్కవరపుకోట: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణనను ఈ నెల 27న ప్రారంభించి వారం రోజుల్లో పూర్తిచేయాలని ట్రైనర్లు జామి తహసీల్దార్ హేమంత్ కుమార్, ఎస్.కోట ఎంపీడీఓ శేషుబాబు సూచించారు. కొత్తవలస, ఎల్.కోట మండల పరిషత్ కార్యాలయాల్లో ఆయా మం డలాల సచివాలయ సిబ్బందికి మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ కులగణన కోసం యాక్టివ్ వలంటీర్లకు ప్రత్యేక యాప్ ఇస్తామని, అందులో ప్రతీ కుటుంబం వివరాలను నమోదు చేయాలన్నారు. పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శుల ఆమోదం తెలిపిన తర్వాతే ఈ వివరాలను ఆన్ లైన్ చేయాల్సి ఉంటుందన్నారు. కులగణన వివరాలు గోప్యంగా ఉంచాలని సూచించారు. ఈ నివేదికల ఆధారంగా ఎలాంటి పథకాలు అమలు చేయడం, తొలగించడం కాని జరగదని స్పష్టం చేశారు. కొత్తవలస, ఎల్.కోట తహసీల్దార్‌లు శ్రీనివాసమిశ్ర, కల్యాణ్‌చక్రవర్తి, ఎంపీడీఓలు వై.పద్మజ, కె.రూపేష్ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం సర్వే చేయాలి

దత్తిరాజేరు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం కులగణన సర్వే చేయాలని ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు సూచించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, యాక్టివ్ వలంటీర్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన శిక్షణను ఆయన ప్రారంభించారు. గజపతినగరం ఎంపీడీఓ, నోడల్ అధికారి కిశోర్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో 1931లో కులగణన జరిగిందని, మళ్లీ ఇన్నాళ్లకు ప్రభుత్వం కులగణన చేస్తోందని చెప్పారు. వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు మండల శ్రీను, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు పాల్గొన్నారు.

'సుపథ' కృషి అభినందనీయం



సుపథ పరీక్షల మెటీరియల్‌ను విడుదల చేస్తున్న ఎంఈఓ బూసినాయుడు

చీపురుపల్లి: మానవతా విలువలు, మాతృభాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం సుపథ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినంద నీయమని ఎంఈఓ ఎం.బూసినాయుడు అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సుపథ ప్రతిభా పరీక్షల మెటీరియల్‌ను మంగళవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక, మానవతా విలువలను విద్యార్థుల్లో పెంపొందిం చేందుకు సుపథ సంస్థ ఏటా ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగానే ఈఏడాది డిసెంబర్ 17న పట్టణంలోని రుంకాన వీధిలోని దత్తసాయి మందిరం ఆవరణలో సుపథ ప్రతిభా పరీక్షలు నిర్వహించనున్నారని చెప్పారు. తెలుగు తెలుసుకుందాం, పద్య, శ్లోక పఠనం, గేయాలు, వ్యాసరచన, క్విజ్, ప్రశ్నోత్తర రామాయణం వంటి అంశాలపై ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల స్థాయిలో ఈ పరీక్షలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ఎలాంటి ప్రవేశ రుసుం లేదని, విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఈ సుపథ కో–ఆర్డినేటర్ మిరియాల కృష్ణారావు, హెచ్ఎం చంద్రశేఖర్, తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయండి



మాట్లాడుతున్న ఆర్డీఓ శాంతి

చీపురుపల్లి: అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని ఆర్డీఓ బి.శాంతి సూచించారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, కళాశాలల యాజమాన్యాలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వా రందరితో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయించేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ ను ఎన్నికల విభాగం అ ధికారులు, సిబ్బంది చురుగ్గా నిర్వహిస్తున్నారని, వారికి రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు ఉన్నా వా టిని సరిచేసుకోవాలని సూచించారు. చీపురుపల్లి తహసీల్దార్ ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌లను సద్వినియోగించుకోండి



వర్క్‌షాప్‌లో విద్యార్థులతో ప్రిన్సిపాల్ జాషువా జయప్రసాద్

చీపురుపల్లిరూరల్(గరివిడి): ఇంజినీరింగ్ విద్యార్థులు వర్క్‌షాప్‌లను సద్వినియోగించుకోవాలని గరివిడి అవంతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్ అన్నారు. నాన్‌డిస్ట్రక్టివ్ టె స్టింగ్ మెథడ్స్ అనే అంశంపై ఆకళాశాలలో ఇంజినీరింగ్,డిప్లొమా మెకానికల్ విభాగం విద్యార్థులకు మంగళవారం వర్క్‌షాప్ నిర్వ హించా రు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తయారు చేసిన ఆబ్జె క్ట్‌ను బ్రేక్ చేయకుండా అందులోని లోపాలను గుర్తించడానికి నాన్‌డిస్ట్రక్టివ్ టెస్టింగ్ మెథడ్స్ ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టెస్టింగ్ మెథడ్స్‌ను కాస్టింగ్, వెల్డింగ్, మెరైన్, ఏరోనాటికల్ అప్లికేషన్స్‌లో, జర్న ల్ బీరింగ్ టెస్టింగ్‌లో ఎక్కువగా ఉపయోగిస్తారని వివరించారు. ఈసర్టిఫికెట్‌కు అంతర్జాతీయ గుర్తింపు ఉంటుందని, బహుళ కంపెనీల్లో ఉద్యోగాలు పొందేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, కళాశాల ఏఓ జి.అనిల్‌కుమార్, మెకానికల్ విభాగాధిపతి ఏ.ఆర్.నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.